
# భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి








జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
ఆదివారం 13 జూలై 2025
పేజీలు : 10


# నా ప్రాణం ఉన్నంతవరకు పడమటి అంజన్న భూమిని అన్యక్రాంతం కానివ్వను




నా ప్రాణం ఉన్నంతవరకు శ్రీ పడమటి ఆంజనేయస్వామి సంబంధించిన భూమిని అన్యక్రాంతం కానివ్వనని పశుసంవర్ధక యువజన సర్వీసుల,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో వంశపారపర్య ఆలయ ధర్మకర్తగా ప్రాణేశా చారి ప్రమాణ స్వీకార కార్యక్రమం



# నిండుగా.. జూరాల

**ధరూరు**

ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద కాస్త పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. గురువారం 1.07 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. శుక్రవారం రాత్రి 9 గంటల వరకు 1.09 లక్షలకు పెరిగినట్లు వివరించారు. దీంతో ప్రాజెక్టు 10 క్రస్ట్‌గేట్లు ఎత్తి 67,310 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. విద్యుదుత్పత్తి నిమిత్తం 30,316 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315, భీమా లిఫ్ట్%-%1కు 1,300, ఆవిరి రూపంలో 44, ఎడమ కాల్వకు 770, కుడి కాల్వకు 460, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 150, సమాంతర కాల్వకు 800, భీమా లిఫ్ట్%-%2కు 750 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7.778 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దిగువ, ఎగువ జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగుతోంది. శుక్రవారం 11 యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తి చేపట్టినట్లు ఎస్ఈ శ్రీధర్ తెలిపారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్థానిక సీఐ నాగార్జున అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అండర్ 14,16,18,20 బాల బాలికలు, మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్ లు విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం క్రీడా ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం తో పాటు దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు సిద్ధిస్తాయి అందుచేత విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా ఎదగాలని ఆకాంక్షించారుక్రీడలతో స్నేహ సంబంధాలు అలవరుతాయి అలాగే శారీరక మానసిక ఉల్లాసం కలిగి క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

# ఆషాడ మాసంలో మహిళల గోరింటాకు సంబరాలు

**కల్వకుర్తి జులై 12 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణ పరిధిలోని విద్యానగర్ సింగ్ కాలనీలో మాసం లో గోరింటాకు పెట్టుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆషాడ మాసం లో మహిళలు ఎంతగానో ఇష్టపడే గోరింటాకు ను మహిళలు ఒకరి చేతికి ఒకరు వివిధ డిజైన్లలో వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు వేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, మహిళలు అందరూ ఒకే వేదికలో గోరింటాకు వేసుకోవడం ఐక్యతకు నిదర్శనమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు



# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ చూపు కోల్పోతున్న ఎంతో మంది నిరుపేదలకు

**కొత్త చూపును అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాల సేవలు చాలాసంతృప్తినిస్తున్నాయి**

**ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి**

**కల్వకుర్తి,జులై 12(ప్రజా జ్యోతి):** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ చూపు కోల్పోతున్న ఎంతో మంది నిరుపేదలకు కొత్త చూపును అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాల సేవలు చాలా సంతృప్తినిస్తున్నాయని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి అన్నారు. శనివారం 8వ రోజు సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ... సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి సందర్శించారు. ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లతో కొనసాగుతున్న శిబిరం ఐదు రోజులుగా "140 మంది కంటి" శుక్లాల పేషెంట్లకు సర్జరీ చేయడం పూర్తయిందన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ఆదివారంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన... ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సర కాలంగా వెల్దండ,ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలతో పెద్ద ఎత్తున పేదప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు,వారికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తు,వందల మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తూ,అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేస్తున్నామని... ఇప్పటి వరకు మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన



ఉచిత కంటి శిబిరాలని 20,000 మందికి పైగా సందర్శించగా వారిలో 15,000 మందికి వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశామని, వీటితో పాటు 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని,ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తూ ముందుకు సాగుతున్నాయని ఈ సేవలు ఇలాగే కొనసాగిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగాలని వారికి తెలియజేస్తూ ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, శ్రీపతి, గణేష్,రఘు, యాదయ్య,శేఖర్ రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధ్యక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మ గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయింది కనుక తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాల వారిని వెనుకబడిన తరగతిగా ఎప్పుడు మారుస్తారని ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

**తహశీల్దార్ కార్యాలయం లను ఆకస్మిక తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**




**మహబూబ్ నగర్ జూలై 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు విచారణ చేసి త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తహశీల్దార్ లను ఆదేశించారు. శనివారం అర్బన్ తహశీల్దార్ కార్యాలయం లను ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబ్ నగర్ అర్బన్, రూరల్, కోయిల్ కొండ, హన్వాడ, మహమ్మదా బాద్,నవాబ్ పేట, బాలా నగర్, జడ్చర్ల మండల తహశీల్దార్ కార్యాలయం లను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, రేషన్ కార్డులు జారీకి విచారణ, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తులు, ఓటర్ జాబితా లో మార్పులు, చేర్పులు దరఖాస్తులు పెండింగ్ ఆయా తహశీల్దార్ లతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఏ సమస్యల పై వచ్చాయి.వాటి పరిష్కారం పై నోటీస్, విచారణ చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. సి.ఎం.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ లాగిన్ లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులు క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ జాబితా లో మార్పులు చేర్పులు,నమోదు దరఖాస్తులు బి.ఎల్. ఓ.లు, సూపర్వైజర్ లు త్వరగా విచారణ చేసి పరిష్కరించాలని కోరారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమేట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు బీరప్ప టెంపుల్ - అనంత సాగర్ - 32లక్షలుసీతా రామ చంద్ర స్వామి టెంపుల్ - రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం - రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు..

# సెల్ఫీ దిగుదామని భర్తను నదిలోకి తోసేసిన భార్య

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా కృష్ణా మండలం సరిహద్దు ప్రాంతంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలోనీ రాయచూరు జిల్లా శక్తినగర్ మండలం కాడ్లూర్ గ్రామం సమీపంలో కృష్ణానది పై ఉన్నటువంటి బ్రిడ్జిపై బైక్ ఆపండి సెల్ఫీ దిగుదామని భర్తకు చెప్పి భర్త ఫోన్ తీసేలోపే బ్రిడ్జి పై నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణ నదిలోకి భర్తను భార్య తోసేసింది. శక్తినగర్ కు చెందిన తాయప్పను తన భార్య నది దగ్గరకు వెళ్ళి సెల్ఫ్ ఫోటో దిగుదామని తీసుకెళ్ళి సెల్ఫ్ దిగుతున్న క్రమంలో ఒక్కరిగా నదిలోకి తోసి తానే నదిలోకి జారిపడినట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ లో చెప్పిందని తను హత్యా చేయాలని చూసిందని భర్త ఆరోపించాడు. భార్య తనను నదిలోకి తోసేసిన వెంబడే భర్త తాయప్ప ఈదుకుంటూ నది మధ్యలో ఉన్న బండరాళ్లపై



కూర్చోవడంతో అటుగా వెళ్తున్న యువకులు గ్రామస్థులు గమనించి తెలివిగా తాడు సహాయంతో ప్రాణాలతో ఒడ్డుకు చేర్చారు.

# క్రీడా మైదానాన్ని సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా మైదానాన్ని శనివారం సందర్శించిన పరిశీలించి క్రీడాకారులను సౌకర్యాలను తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అడిగి తేలుకున్నారు. ఇలాంటి మైదానంలో మీలాంటి ఎందరో క్రీడాకారుల్ని తయారు చెయ్యడం కొరకు రాష్ట్రంలో దాదాపు అన్ని మైదానాల్ని పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తున్నా మని అన్నారు. మక్తల్ క్రీడా మైదానానికి కావాల్సిన వసతులను త్వరలోనే కల్పించబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మక్తల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీసుకువచ్చాం. దానికి కావాల్సిన భవన నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని డిగ్రీ కళాశాలకు కేటాయించడం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడామని



తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

ఎన్నికల లబ్ధి కోసమే శంకుస్థాపనలు

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు పోవాలి

**కల్వకుర్తి, జులై12 (ప్రజా జ్యోతి):** రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు శనివారం కల్వకుర్తి పట్టణంలోని వారి నివాసంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని కల్వకుర్తి నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు కల్వకుర్తి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అదేవిధంగా ఆమనగల్ పట్టణ కేంద్రంలో 50 పడుకల ఆసుపత్రి నిర్మాణానికి మాజీమంత్రి హరీష్ రావు శంకుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజలను అధికార కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతుందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు రైతులకు 55 కోట్ల చేయాల్సిన రుణమాఫీని 19 కోట్ల రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రైతు భరోసా 15 వేల హామీ ఏమైందని ప్రశ్నించారు. గ్రామాల్లో గత ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి హరితహారం కార్యక్రమాలు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గాలికి వదిలేసిందని తీవ్రంగా మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు రాయితీ పై యూరియా సరపర చేయలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని దువ్వే పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% ఎస్సీలకు



18/. శాతం రిజర్వేషన్ ఎస్టీలకు 10% రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు పోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు బకాయి పడ్డ 50వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో దళితుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళిత బంధు పథకం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క దళితునికి వచ్చిందా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ దశాబ్ద పాలనలో ప్రతి జిల్లాలో సమీకృత కార్యాలయాలు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దుష్య పరిపాలను అంతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడమ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ మాజీ కౌన్సిలర్లు సూర్యప్రకాశ్ రావు, సైదులు గౌడ్ మనోహర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య నాయకులు తాహెర్ అలీ, భగత్ సింగ్, సురేష్ గౌడ్, చిన్న,రామకృష్ణ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మత్స్య శాఖ కమిషనర్..



**దేవరకద్ర జులై 12 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహ భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టును మత్స్య శాఖ కమిషనర్ నిఖిల మరియు అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ సందర్శించారు. జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ గంజి ఆంజనేయులు అసిస్టెంట్ డైరెక్టర్ రాధా రోహిణి తో కలిసి ఆమె ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన చేపల ఉత్పత్తి సీడ్ ఫామ్ లను ఆమె కులం కుశంగా పరిశీలించి జిల్లా అధికారులకు తగు సూచనలు చేశారు. శిథిలావస్థకు చేరిన సీడ్ ఫామ్ మరమ్మతుల కోసం అవసరమైతే కొత్త వాటిని నిర్మించడానికి తగిన ప్రణాళికలు రూపొందించి వెంటనే పంపించాలని ఆదేశించారు. జిల్లా మొత్తం అవసరమైన చేప పిల్లల పెంపకానికి ఉపయోగపడే విధంగా కొత్త ఫామ్ లను నిర్మిస్తామని తెలిపారు. జిల్లా మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ గంజి ఆంజనేయులు గత రెండు సంవత్సరాలలో మత్స్యశాఖ లో శిక్షణ పొంది ఉత్తీర్ణ పొందిన వారికి సంఘం సభ్యత్వం వెంటనే కల్పించాలని ,జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ వెంకట రాములు దేవరకద్ర, దేవరకద్ర మాజీ ఎంపీటీసీ వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి, కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈపాస్ బయోమెట్రిక్ లో కాసులు వసూల్



**300 రూపాయలు ఇస్తేనే యంత్ర మార్పిడి**


ఆవేదన వ్యక్తం చేస్తున్న డీలర్లు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 12 :** ఈపాస్ బయోమెట్రిక్ లో డీలర్ల నుంచి కాసులు వసూలు చేస్తున్న ఈపాస్ బయోమెట్రిక్ సిబ్బంది ఒక్కొక్క రేషన్ డీలర్ దగ్గర 300 నుంచి500 ఇస్తేనే యంత్ర మార్పిడి చేస్తున్నట్లు వారు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 506 రేషన్ చౌక ధర దుకాణాలు ఉన్నట్లు వారు తెలిపారు. ఈపాస్ బయోమెట్రిక్ చేయాలంటే పైసలిస్తేనే యంత్ర మార్పిడి చేస్తున్నారని కొందరు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజా పంపిణీలో ప్రజలకు రైతులకు నిత్యవసర సరుకులు అందించాలని ప్రజల పైన డీలర్లపై ఎటువంటి భారం పడకుండా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు కాంట్రాక్టర్లు ఈ రకంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. అక్రమాలకు తావు లేకుండా నూతన సాంకేతిక విధానాన్ని ప్రభుత్వం తీసుకురావడం అందులో భాగంగా ఈపాస్ మిషన్ నూతన ప్రయోమెట్రిక్ యంత్రాన్ని డీలర్లకు ఎటువంటి రుసుం లేకుండా ప్రభుత్వమే భరిస్తూ నిత్యవసర సరుకులు ప్రజలకు రైతులకు ఉచితంగా అందించాలని కృషి చేస్తుంటే జిల్లావ్యాప్తంగా ఈ రకంగా యంత్ర మార్పిడి చేసేవాళ్ళుమాత్రం డీలర్ల నుంచి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు పడమటి అంజన్న భూమిని అన్యక్రాంతం కానివ్వను

-పశుసంవర్ధక యువజన సర్వీసుల, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** నా ప్రాణం ఉన్నంతవరకు శ్రీ పడమటి ఆంజనేయస్వామి సంబంధించిన భూమిని అన్యక్రాంతం కానివ్వనని పశుసంవర్ధక యువజన సర్వీసుల,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో వంశపారపర్య ఆలయ ధర్మకర్తగా ప్రాణేశా చారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక యువజన సర్వీసుల,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని పడమటి ఆంజనేయస్వామి ముందు దేవాదాయ శాఖ అధికారులు మంత్రి సమక్షంలో ప్రాణేశాచారితో ఆలయ ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తూ తనచాంబల్లో మా ఇంటి దేవుడైన ఇలవేల్పోయిన పడమటి ఆంజనేయస్వామి ఫోటోతో ప్రవేశించడం జరిగిందని. మా ఇంటి దేవునికి సంబంధించిన ఆలయ భూమిని ఎవరు ఆక్రమించిన సహించేది లేదని ఎంతటికైనా వెళ్తానన్నారు. ఆలయ అభివృద్ధికి గాను తన వంతుగా కృషి చేస్తానన్నారు పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి దాదాపు రెండు కోట్లరూపాయల మంజూరు చేయడం జరిగిందని. అందులో గాలిగోపురం. కళ్యాణమండపం, గర్భగుడిలో వెలుపల సాలాహారం నిర్మాణాం చేయిస్తా అని.ఇటీవల పడమటి ఆంజనేయస్వామి తిరుణాలకురాష్ట్ర దేవదాయ మంత్రి కొండా సురేఖ ఆహ్వానించడం జరిగిందని అతి పురాతనమైన గుడి




అభివృద్ధి విషయం ఆమె దృష్టికి తీసుకెళ్లగా ఆమె నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలోని పలు దేవాలయ అభివృద్ధి గాను దాదాపు 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించా అని త్వరలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. కృష్ణానది తెలంగాణలోని మఖ్తల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్నటువంటి కృష్ణానది రాబోయే కృష్ణ పుష్కరాలకు గాను నియోజకవరంలో భక్తులు పుష్కర స్నానం చేసుకునేందుకు అన్ని విధాలుగా ఏర్పాటు చేస్తానని నియోజకవర్గంలోని అతి పురాతనమైన దేవాలయాలను దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తానన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు,ఈవో శ్యామసుందర చారి, బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య,మాజీ సర్పంచులు రామారావు, సూర్యనారాయణ గుప్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, కట్టా సురేష్,తాసిల్దార్ సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




కల్వకుర్తిసర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున.

**కల్వకుర్తి,జులై 12 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్థానిక సీఐ నాగార్జున అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అండర్ 14,16,18,20 బాల బాలికలు, మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్ లు విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం క్రీడా ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం తో పాటు దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు సిద్ధిస్తాయి అందుచేత విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా ఎదగాలని ఆకాంక్షించారుక్రీడలతో స్నేహ సంబంధాలు అలవరుతాయి అలాగే శారీరక మానసిక ఉల్లాసం కలిగి క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పరశురామ్, అంజయ్య లతో పాటు సీనియర్ క్రీడాకారుడు స్టైలాబ్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్ అంజి జగన్ లు పాల్గొన్నారు. వీరితో పాటు పీ డీ లు ఎస్.ప్రసాద్ , ప్రకాష్ , మైబమ్మ, శారద , జగన్ , బాల శ్రీ, సుభాషిని, బాలయ్య, పీ ఈ టీ లు రాజేందర్, మల్లేష్ రాధిక, విజయలక్ష్మి, గోమతి, అనిత, వెన్నెల, పద్మ,మల్లేష్ లతో పాటు మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జంట పాముల సైయ్యాట




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని న్యూ మారుతి నగర్ కాలనీలోని ఇండ్ల మధ్యలో రెండు పాముల ఒక గంట పాటు సైయ్యాట ఆడాయి, పాముల సైయ్యాట చూపరులను మంత్రముగ్ధుల్ని చేసింది అది చూసిన కొందరు యువకులు తమ ఫోన్ లో అతి దృశ్యాలను చిత్రీకరించారు. అట్టి వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది, జంట పాముల సయ్యాటతో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండుతాయని ప్రజల నమ్ముతుంటారు.

## ఘనంగా ధన్వంతర వరుణ యజ్ఞం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వేద పండితులతో శనివారం ధన్వంతరి,వరుణ యజ్ఞాన్ని నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల దేవాలయంలో ఉడిపి పేజావరి మఠం శిక్షకుడు రాఘవేంద్ర చారి ఆలయ పూజారి ప్రాణేశ చారి, విష్ణుబట్, అజయ్,ధన్వంతరి విష్ణు తీర్థ చారి,యజ్ఞాన్ని నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలంలో సకాలంలో వర్షాలకు రైతులు ఆకాశం వైపు చూస్తున్నా రని. కొద్దిగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. వీటి నివారణ కోసం వనమూలికలతో. స్వచ్ఛమైన ఆవునేతితో యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని యజ్ఞం నిర్వాహకులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి జులై 12 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామానికి చెందిన శివయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తక్షణమే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అందజేసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ బన్నీ లక్ష్మయ్య, పాతర్లపల్లి కృష్ణయ్య, పరశురాములు, బాలస్వామి, ఉన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు,నూతన ఉద్యోగులకు సన్మానం

**కల్వకుర్తి జులై 12 (ప్రజా జ్యోతి):** ఛకల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో డివిజన్ గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) డివిజన్ అధ్యక్షుడు నారాయణ గౌడ్ అధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంసెట్ వంటి పరీక్షలలో మెరిట్ సాధించిన ఉత్తమ విద్యార్థులకు, నూతన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు యూటీఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు సంజీవ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు మండలాలకు చెందిన దాదాపు 30 మంది విద్యార్థులకు,10 మంది ఉద్యోగులకు సన్మానించి, రిబహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాలస్వామి గౌడ్, శివయ్య గౌడ్,



అర్జున్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్, అల్లాజీ గౌడ్, లింగం గౌడ్, సురేంద్ర గౌడ్, రవి గౌడ్, గోపాల్ గౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, సదానందం గౌడ్, తాళ్ల శివ లీల, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..,

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులను అందుకోవడానికి బీసీ ల్లారా సిద్ధం కండి..

## 42 శాతం రిజర్వేషన్ల హామీతో పాటు అమలు బాధ్యత కూడా కాంగ్రెస్ దే...

## తెలంగాణలో రానున్నది బీసీల రాజ్యమే....

## క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో ఊపందుకున్న బీసీ రాజ్యాధికార ఉద్యమం.....

## బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్....



**కల్వకుర్తి జూలై12( ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులను అందుకోవడానికి బీసీ లు సన్నద్ధం కావాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్ బీ ప్రభుత్వ అతిథి గృహంలో బీసీ సంఘం సీనియర్ నాయకుడు పెద్దయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా బీసీ ముఖ్య నాయకుల సమావేశానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో కలిసి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12750 గ్రామ పంచాయితీలకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు 560 మండలాల ఎంపీటీసీ, జెడ్పీటీసి చైర్మన్లు,వైస్ చైర్మన్లు,మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా రాజకీయ పదవులను అందుకోవడానికి బీసీ నాయకులంతా సిద్ధం కావాలని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీతో పాటు దాని అమలు బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఉంటుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రానున్నది బీసీల రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార ఉద్యమం ఊపందుకుందని బీసీ ఉద్యమానికి సహకరిస్తున్న అన్ని వర్గాలకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. సామాజిక న్యాయ సాధన కోసం కృషి చేయడం శుభసూచకం... కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్... రాజ్యాంగంలో రాసుకున్న సామాజిక న్యాయ సాధన, సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుండటం శుభ సూచకమని కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ అభిప్రాయపడ్డారు.బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 30 జిల్లాలలో కమిటీలు పూర్తి చేయడం బీసీల రాజ్యాధికార ఉద్యమంలో నూతన శకానికి నాంధి పలుకుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో సర్పంచుల ఫోరమ్ చైర్మన్ జంగయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజి శ్రీనివాస్,బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు మ్యాకల రాజేందర్,ప్రధానకార్యదర్శి గోపాల్,బీసీ నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, సైదులుయాదవ్, పాండయ్య, కారే కృష్ణయ్య,పాలాది బాలరాజు,వంగూరి రాజేష్ గౌడ్,బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు,రాష్ట్ర యువజన నాయకులు మడత కిషోర్,పొడకంటి సాయి,సట్ల ప్రభాకర్,వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**బిఆర్ఎస్ పాలనలో మఖ్తల్ టూ నారాయణపేట రోడ్డుకు మట్టి కూడా వేయలేదు**

**-మఖ్తల్ టూ నారాయణపేట జిల్లాకు 156 కోట్లతో నాలుగు లైన్ల రహదారికి శంకుస్థాపన చేస్తాం: మంత్రి వాకిటి శ్రీహరి**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 12 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. మఖ్తల్ పట్టణ కేంద్రంలో పెద్ద చెరువు అలుగుపై స్థానిక నల్లజానమ్మ దేవాలయం వెనుక భాగంలో కల్వర్ట్ నిర్మాణానికి భూమి పూజతో పాటు కృష్ణ, మాగనూరు మండలాలలో మరియు ఊట్కూరు మండలం బిజ్వర్ గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామానికి బీటీ రోడ్లకు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 74 సంవత్సరాల కొత్తపల్లి గ్రామస్తుల కల నెరవేరిందని,బిజ్వార్ నుండి కొత్తపల్లికు బీటీ రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 90 లక్షల నిధులు మంజూరు చేసిన ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ఊట్కూరు మండలంలో మరో ఆరు ఏడు గ్రామాలకు బీటి రోడ్ల ఏర్పాటు కోసం ప్రపోజల్ తీసుకోవడం జరిగిందని, గత పాలకులను అనేక సార్లు గ్రామ ప్రజలు రోడ్డు వేయించాలని కాళ్ళు మొక్కిన ఎవరు పట్టించుకోలేదనీ, ఈ ప్రజా ప్రభుత్వంలో కృష్ణ మాగనూరు మండలాలలో కూడా బిటి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్నామని, మఖ్తల్ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రానికీ 23 కిలోమీటర్ల రోడ్డు నరకంగా ఉందనీ, మరో 15 రోజుల్లో మఖ్తల్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికీ 156 కోట్లతో నాలుగు లైన్ల రహదారికి శంకుస్థాపన చేయనున్నామని,గత ప్రభుత్వం గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్, మండలం నుంచి జిల్లా కేంద్రానికి రెండు లైన్ల రోడ్డు వేస్తామని పొడుగు పొడుగు మాట్లాడారనీ,గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపేట టూ మక్తల్ రోడ్డు గుంతలకు కనీసం మట్టి కూడా వేయలేదనీ తాను ఎమ్మెల్యేకి గెలిచిన తర్వాత తన నిధులనుండి 38 లక్షలు మంజూరు చేయించి గుంతలను పుడిచివేయించనని, బడుగు బలహీన వెనకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రజాపాలన పనిచేస్తుందని,కేవలం ఒక బిజ్వార్ గ్రామానికి 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఊట్కూరు మండలానికి మొత్తం 300 మంజూరు చేయించామన్నారు. కొత్తపల్లి గ్రామ ప్రజలకు గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు రోడ్డు మంజూరు చేయించిన తర్వాతనే ఈ గ్రామానికి వచ్చాననీ, మన జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిఓ 14 ద్వారా 4500 కోట్లతో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రవేశ పెట్టి ఇప్పటికే 200 కోట్లు లైనింగ్ పనులు ప్రారంభించామని,ఈ పథకం ద్వారా మక్తల్ మండలం చిన్న గోపులపూర్ నుండి వికారాబాద్ వరకు 7.2 టీఎంసీల నీటిని తరలించడం ఓ మహాతర కార్యక్రమనీ, ఊ ట్కూరు మండలం గతంలో నీరు లేక ఒట్టి గడ్డ ఉండేదన్నారు. ఇప్పుడు ఈ పథకం ద్వారా మండలం మొత్తం పంటలతో శష్యశ్యామలం కాబోతుందని, ఈపథకం ద్వారా 39వేల ఎకరాల భూమి పంటలకు అనువుగా మారబోతుందని ఇంతకంటే సంతోషకరమైన విషయం ఇంకేం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.